**పత్రికా ప్రకటన**

కంటి కాన్సరున్న పిల్లలకు సంరక్షణ అందించడానికి

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భాగస్వామ్యం

**జులై 7, 2023:** తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కంటి కాన్సరున్న పిల్లలకు సంరక్షణ అందించడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భాగస్వాములయ్యారు. సహకారం మూడు కీలక అంశాల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకుంది: రోగులు మరియు సాధారణ ప్రజలలో కంటి కాన్సరుగురించిన అవగాహన పెంచడం; కంటి కాన్సరున్న పిల్లలకు వైద్య మరియు శస్త్రచికిత్స చికిత్సలు అందించడం; మరియు వారు త్వరితంగా స్వస్థత పొందడంలో సహాయపడే పోషకాహార సప్లిమెంట్లను సరఫరా చేయడం.

భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించడానికి ఒక ఒప్పందంపై ఇండియన్ ఆయిల్ కార్పొరేషనులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధిపతి శ్రీ బి అనిల్ కుమార్ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ సంతకాలు చేసారు.

కంటి కాన్సర్ అనేది కంటి చుట్టూ ఉన్న టిష్యూలలో లేదా కనురెప్ప లేదా కంజంక్టివా (మన కళ్ళను రక్షించే సన్నటి, స్పష్టమైన పొర) వంటి వెలుపలి భాగాలలో పెరిగే అనేక రకాల కాన్సర్ లేదా కణుతులను సూచిస్తుంది. కంటి కాన్సర్ పట్ల ప్రజలకు అవగాహన చాలా తక్కువగా ఉన్నది. కాన్సర్ కళ్ళను ప్రభావితం చేస్తుందనే అవగాహన కొంతమందికి మాత్రమే ఉన్నది. ఇది ప్రాణం మరియు దృష్టికి ముప్పు కలిగిస్తూ, నవజాత శిశువులు, పిల్లలు మరియు పెద్దలలో సంభవించవచ్చు. త్వరితంగా నిర్ధారణ జరగకుండా, సముచిత చికిత్స జరగకపోతే, కంటి కాన్సర్ రెండో కంటికి లేదా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించవచ్చు, అయితే, కణితిని గుర్తించి, త్వరితంగా చికిత్స చేస్తే, దీనిని నయం చేయవచ్చు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కంటి కాన్సర్ సేవల అధిపతి డా స్వాతి కలికి** కాన్సర్ రోగుల చికిత్సలో మూడు లక్ష్యాలను ఉద్ఘాటించారు: జీవితాలను రక్షించడం, కంటిని రక్షించడం, మరియు చూపును రక్షించడం. కేసులలో గణనీయమైన శాతంలో రోగులు వ్యాధి తీవ్రదశకు చేరుకోవడంవలన కంటిని తొలగించే శస్త్రచికిత్స అవసరమవుతుంది. ఇది తరచుగా అవగాహనా లోపం లేదా సంరక్షణ పరిమితంగా అందుబాటులో ఉండటంవలన జరుగుతుంది. అందువలన, కంటి కాన్సర్ లక్షణాలు మరియు సమయోచిత చికిత్సను ప్రోత్సహించడం పట్ల రోగులు మరియు

సంరక్షకులలో అవగాహన పెంచడం కీలకం. కంటి కాన్సర్ చికిత్స సుదీర్ఘమైనది మరియు ఖరీదైనది. ప్రాణహాని కలిగించే ఈ వ్యాధిపట్ల అవగాహన కల్పించడంలో మరియు పేదకుటుంబాల పిల్లలకు ఉచిత చికిత్స అందించడంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషనుతో ఈ భాగస్వామ్యం అత్యంత విలువైనది. ఈ కీలక రంగంలో వారి ఉదార మద్దతుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషనుకు డా కలికి కృతజ్ఞతలు తెలిపారు.

"కంటి కాన్సరున్న పిల్లల దృష్టి మరియు ప్రాణాలను రక్షించే ప్రయత్నాలకు దోహదపడటంలో ఎల్విపిఇఐతో భాగస్వాములవడం మాకు సంతోషంగా ఉన్నది," అని పంచుకున్నారు **శ్రీ బి అనిల్ కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషనులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధిపతి.**

**ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) భారతదేశంలో ఇది తన సంస్థాగత సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) పట్ల సుస్థిరమైన నిబద్ధతకు పేరుగాంచిన ఒక ప్రధాన చమురు మరియు గ్యాస్ కంపెనీ. సంస్థ సంస్థాగత సామాజిక బాధ్యతా కార్యకలాపాలు సమాజ సమగ్ర సంక్షేమం మరియు సుస్థిరమైన అభివృద్ధికి దోహదపడుతూ, విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణం, మరియు సమాజ అభివృద్ధిపై దృఢమైన కేంద్రీకరణతో అనేక పరుధులలో విస్తరించి ఉన్నాయి.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.